

రిటైర్మెంట్ తర్వాత ... ప్రజా సేవకు అంకిత మవ్వాలి...!

- అంబటి వీరనారాయణ

మిర్యాలగూడ, అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):

ఉద్యోగ విరమణ అనేది కేవలం సర్వీసు ముగియడమేనని, ప్రజాసేవకు కాదని స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ మిర్యాలగూడ మండల శాఖ అధ్యక్షుడు అంబటి వీరనారాయణ అన్నారు.

వివరాలు 2లో



ఆదివారం 01 నవంబర్ 2026 పేజీలు:16

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



చిట్యాల అక్టోబర్ 31 ప్రజాజ్యోతి

రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు విక్రయించి మద్దతు ధర పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం సూచించారు. శనివారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల,పిట్టంపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం, తెలంగాణ విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, తూకాల్లో ఎలాంటి మోసాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

వివరాలు 2లో



పేదల సొంతింటి కలకు సర్కారు భరోసా.. సూర్యాపేటకు 657 ఇళ్లు

- వారం రోజుల్లో నిర్మాణాలు ప్రారంభించాలి..

100 రోజుల్లో పూర్తి చేయాలి

- లబ్ధిదారులకు

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచన



సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే 319 ఇళ్లు మంజూరు చేయగా, రెండో విడతలో మరో 657 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు.

వివరాలు 2లో



భువనగిరి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్



భువనగిరి,అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ,అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ వార్షిక తనిఖీలో భాగంగా భువనగిరి సబ్ డివిజన్ పోలీస్ కార్యా లయాన్ని సందర్శించి కార్యాలయంలోని వివిధ రికార్డులు,రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పిటిషన్లు,ఆర్టీఐ ఫైల్స్ ఎస్డీపీఓ సందర్శనలు మరియు తనిఖీలకు సంబంధించిన రికార్డులు, గ్రేవ్ క్రైమ్ రిజిస్టర్,జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు.

వివరాలు 2లో

ప్రజాజ్యోతి

ఆదివారం 01 నవంబర్ 2026

పేదల సొంతింటి కలకు సర్కారు భరోసా..

సూర్యాపేటకు 657 ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

శనివారం సూర్యాపేటలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు వారం రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించి,100 రోజుల్లో పూర్తి చేసుకోవాలని సూచించారు 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని,బేస్‌మెంట్,లింటెల్,పైకప్పు నిర్మాణ దశలను బట్టి విడతల వారీగా నిధులు విడుదల చేస్తామని తెలిపారు.ప్రతి నిర్మాణ దశకు సంబంధించిన ఫొటోలను అధికారులకు సమర్పించాలని సూచించారు.వచ్చే జనవరి 26 నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకునేలా లబ్ధిదారులు కృషి చేయాలని కోరారు.నిర్మాణాలకు జిల్లా యంత్రాంగం,మున్సిపల్,గృహ నిర్మాణ శాఖ అధికారులు పూర్తి సహకారం అందిస్తారని భరోసా ఇచ్చారు.ఇళ్ల మంజూరు,నిర్మాణాల్లోఎలాంటి అక్రమాలు,అవకతవకలను సహించబోమని హెచ్చరించారు.



పేదల సొంతింటి కల సాకారం చేస్తాం

ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాద అన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీకి రెండో విడతలో 657 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎంపీ,ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో పథకం అమలవుతోందని పేర్కొన్నారు.గతంలో మాజీ మంత్రి దివంగత దామోదర్ రెడ్డి హయాంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు నేటికీ సంతోషంగా ఉన్నాయని గుర్తుచేశారు.ప్రస్తుతం ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు కూడా నాణ్యమైన ఇళ్లు నిర్మించుకొని కుటుంబాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఇళ్ల నిర్మాణాల వల్ల మేస్త్రీలు,కూలీలు,పెయింటర్లు,నిర్మాణ సామగ్రి వ్యాపారులకు ఉపాధి లభించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని తెలిపారు.సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో కొత్త పింఛన్ల కోసం సుమారు 3,100 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని,అర్హులకు త్వరలో పింఛన్లు అందిస్తామని వెల్లడించారు.అర్హులైన పేదలు,వృద్ధులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ వీణారెడ్డి,హౌసింగ్ పీడీ జబ్బర్,మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా,ఏఎంసీ వైస్ చైర్మన్ గట్టు శ్రీను,ఫ్లోర్ లీడర్ వేణుగోపాల్,వెలుగు వెంకన్న,కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ తర్వాత ... ప్రజా సేవకు అంకిత మవ్వాలి...!

మొదటిపేజీ తరువాయి

శనివారం పట్టణం లో స్థానిక ఉపాధ్యాయురాలు తడకమళ్ళ నాగమణి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొందిన తర్వాత, నాగమణి మరింతగా ప్రజాసేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మండల శాఖ తరుపున ఆమెను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలుతెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి. ధర్మా నాయక్, ఎస్ టి యు టి ఎస్ జిల్లా ఆర్థిక కార్యదర్శి కొనకంచి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు అంగోతు తావుర్య, రామావత్ రాంసింగ్, రమావత్ లాలు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మొదటిపేజీ తరువాయి

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో పాండు, ఏఎంసీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, సింగిల్ విండో చైర్మన్లు సుంకరి మల్లేష్ గౌడ్, ఏనుగు రఘుమా రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, గుత్తా యువసేన అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్న మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ, గుడిపాటి లక్ష్మీనరసింహ, సర్పంచులు భాను శ్రీ, అందే అండాలు రాములు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





భువనగిరి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

మొదటిపేజీ తరువాయి

రికార్డుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని, ప్రతి ఫైల్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ సంబంధిత ఫిర్యాదులు, మానవ హక్కుల కమిషన్ నుంచి వచ్చే పిటిషన్లపై నిర్ణీత గడువులోగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు.పెండింగ్‌లో ఉన్న ఫైల్స్, కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ,బాధ్యతా యుతమైన విధానాన్ని పాటించాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.ఈ వార్షిక తనిఖీలో భువనగిరి డీఎస్పీ రవీందర్ సీఐలు వెంకటేశ్వర్లు,చంద్రబాబు సూర్య నాయక్ ఎస్సైలు లక్ష్మీనర్సయ్య,శ్రీశైలం అనిల్ పాల్గొన్నారు.



అడుగడుగునా ప్రమాద గుంతలు.. పట్టించుకోని పాలకులు, అధికారులు!

- బీమారం--సూర్యాపేట రహదారిపై

నిత్యం ప్రాణసంకటంలో ప్రయాణికులు..

మరమ్మతులు ఎప్పుడంటూ ప్రజల ప్రశ్న



వేములపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):-

రహదారిపై ప్రయాణం అంటేనే వాహనదారులు భయపడుతున్నారు. బీమారం--సూర్యాపేట ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో నిత్యం ప్రయాణించే ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ప్రతి అరకిలోమీటర్‌కు ఒకచోట పెద్దపెద్ద గుంతలు దర్శనమిస్తుండగా, మరికొన్ని చోట్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిని కంకర బయటకు తేలింది. దీంతో ఈ రహదారిపై ప్రయాణం వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది.నిత్యం ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలపై రాకపోకలు సాగించే ప్రయాణికులు గుంతలను తప్పించుకుంటూ ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఎదురుగా వాహనాలు వస్తున్న సమయంలో గుంతలను తప్పించే ప్రయత్నం చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఒక్కసారి అదుపుతప్పినా తీవ్ర ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని చెబుతున్నారు.ఇప్పటికే రహదారి పలుచోట్ల పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నా పాలకులు, అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాహనదారులు భయపడుతూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బీమారం--సూర్యాపేట రహదారిని పరిశీలించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే రహదారిని బాగు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముగిసిన ఉర్సు ఉత్సవాలు

- ఘనంగా హజరత్ లాల్ షా వలి బాబ

రహేమతుల్లాహ్ అలై పంఖ ఊరేగింపు

భువనగిరి,అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని సమద్ చౌరస్తా వద్ద గల హజరత్ లాల్ షా,వలి బాబా,ఉర్సు ఉత్సవాలలొ భాగంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పూల చాదర్ సమర్పించి ఫాతేహా అనంతరం ఉర్సు ఉత్సవ కమెటీ ఆధ్వర్యంలో ఘనంగా పంఖ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ పంఖ కార్యక్రమం లొ దర్గా ఖాదీమ్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఉర్సు ఉత్సవ కమెటీ సభ్యులు,రఫీఖ్ ఎండీ,ఆదిల్ ఎండీ బాబా ఎండీ జుబేర్,రాషెద్,షకీల్ రెయ్యాన్,ఉమర్ మొఖ్తార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలకు సహకరించి దర్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మున్సిపాలిటీ కమిషనర్ కి,మరియు బందోబస్త్ ఏర్పాటు చేసిన డి ఎస్పీ కి పట్టణ సీఐ కి, అలాగే వివిధ డిపార్ట్మెంట్ ల సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శంకర్

ఆలేరు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కందుల శంకర్ కి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా పదవి లభించిన సందర్భంగా శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగరావు ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా బీబీనగర్ లక్ష్మణ్, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులుగా పులేపాక విజయ్ కుమార్ , ఆలేరు పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పుల్లూరు రవి తదితరులు ఉన్నారు.

హాలియాలో ఇందిరా గాంధీ వర్ధంతి, పటేల్ జయంతి

హాలియా,అక్టోబర్31(ప్రజా జ్యోతి)



భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి భారత ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం హాలియా ప్రధాన సెంటర్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. దేశ సమగ్రత ఐక్యత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలను ప్రజా సంక్షేమానికి చేసిన కృషిని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, చిట్టిపోలు కరుణాసాగర్, మజాహర్ మొహినుద్దీన్,కో ఆప్షన్ సభ్యుడు వర్కాల శేఖర్ రెడ్డి,గద్దం రమణయ్య,నామిని సుధాకర్,హనుమంతరావు, మాజీ కౌన్సిలర్ తక్కెళ్ళపల్లి సైదులు,ఎడవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజా సేవలే మనకు గుర్తింపు

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవిలి

నల్లగొండ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



శాలిగౌరారం, ఉద్యోగులుగా నిస్వార్థంగా ప్రజలకు చేసే సేవలే శాశ్వతంగా గుర్తుండిపోతాయని నల్లగొండ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి అన్నారు. శాలిగౌరారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బంగారు విజయ్ కుమార్ పదవీ విరమణ వీడ్కోలు సభ శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ విజయ్ కుమార్ 36 ఏళ్ల సర్వీసులో ఎలాంటి మచ్చలేకుండా వివిధ ప్రాంతాల్లో నిజాయితీగా పనిచేసి మండల అభివృద్ధికి పాటుపడ్డారని ప్రశంసించారు.అనంతరం విజయ్ కుమార్-లక్ష్మి దంపతులకు రమాదేవి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేతేపల్లి, కట్టంగూర్ ఎంపీడీఓ సలీం, ఎంపీడీఓ అంజన్ రెడ్డి, శాలిగౌరారం, కట్టంగూర్ ఏపీఓలు జంగమ్మ, కడియం రామ్మోహన్, శాలిగౌరారం ఎంఈఓ మండుల సైదులు, ఇంచార్జ్ ఎంపీవో కురిమిళ్ల జయకర్, సూపరిండెంట్ శ్రీనివాస్, ఈసీ నాగారం నరేష్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు చింత నరేందర్, వెంకన్న, శాంతన్ మహారాజ్,సట్టు వెంకన్న, బట్ట సైదులు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

చిట్యాల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):



చిట్యాల: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో శని వారం జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ముందుగా పుర చైర్ పర్సన్ పందిరి గీత రమేష్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం పటేల్ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఐక్యతను కాపాడుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కమిషనర్ యు.గురులింగం, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొని ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.

చిలుకు నాగరాజు జన్మదిన వేడుకలు

ఆలేరు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు జన్మదిన వేడుకల సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ హాజరై పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, తదితరులు ఉన్నారు.



ఇందిరమ్మ త్యాగాలు చిరస్మరణీయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి);

భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి, దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాసు, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు,పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ,జడల చిన్న మల్లయ్య, సీనియర్ నాయకులు పాటి నర్సిరెడ్డి,కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్,బొబ్బలి సందీప,కోనేటి ఎల్లయ్య,జర్రిపోతుల సత్యనారాయణ గౌడ్, నాగిళ్ల సుధాకర్ (కావేరి)కో ఆప్షన్ మెంబర్స్ బెల్లి సత్తయ్య,ఇమ్రాన్ నాయకులు పిషాటి భీష్మారెడ్డి కోనేటి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తకు కిషన్ నాయక్ ఆర్థిక చేయూత

- వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత

దేవరకొండ, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి) :



దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండలానికి చెందిన బీఎల్ఓగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త ఎర్ర అలివేలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ మానవతా దృక్పథంతో స్పందించి, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని అలివేలు కుమారుడు ఎర్ర కోటికి అందించారు.ఈ సందర్భంగా కిషన్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎర్ర అలివేలు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి సర్పంచ్ కూనరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, వార్డు సభ్యులు కత్తు రమేష్, ఎర్ర వంశీకృష్ణ, రామావత్ దామోదర్ నాయక్, ఎర్ర నరేందర్, శివకుమార్, ఎర్ర సైదులు, ఎర్ర శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 42వ వర్ధంతి

ఆలేరు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ 42వ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు, పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సుబ్రహ్మణ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఆత్మ డైరెక్టర్ రమేష్, వార్డు సభ్యులు మధు ఉప్పలయ్య మధు చందు ఉదయ్ శేఖర్ ఇస్తారి మల్లేష్ యాదగిరి బాలరాజు అశోక్ యాదగిరి ఉమేష్ నాగరాజు సిద్దులు పాండు రాములు నర్సింలు బోట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- చిరుమర్తి లింగయ్య

చిట్యాల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ప్రతి గింజను కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం తడిసిందని ఆయన ఆరోపించారు.చిట్యాలలోని ఉరుమడ్ల రోడ్డులో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.20 రోజులుగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోస్తే పట్టించుకున్న వారు లేరని అన్నారు.గతంలో బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొనుగోళ్లపై ప్రణాళిక బద్ధంగా వ్యవహరించేవారని, కానీ ఈ సర్కారుకు ముందుచూపే లేదని ఆయన విమర్శించారు.దున్నపోతు మీద నీళు పోసిన చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, రైతులు పండించిన కొద్దిపాటి ధాన్యాన్ని కూడా కొనే స్థితిలో లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.గతంతో పోలిస్తే ఈసారి పంట దిగుబడి తగ్గిందని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి గెలిచినప్పటి నుండి ఢిల్లీకి చక్కర్లు కొట్టడంతోనే సరిపోతుందని, రాష్ట్ర అభివృద్ధిని, రైతుల అవస్థలను పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు చిరుమర్తితో తమ బాధను వెలబోసుకున్నారు.ఒక్క అధికారి కూడా కొనుగోలు కేంద్రానికి రాలేదని, వర్షానికి ధాన్యం మొత్తం తడిచిపోయిందని, ఎలాంటి వసతులు ఏర్పాటు చేయలేదని వారు దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్ ఎస్కే షబానా అజీముద్దీన్, బిఆర్ఎస్ నాయకులు జమాన్ల శ్రీనివాస్ రెడ్డి, బొబ్బలి శివ శంకర్ రెడ్డి, జిట్ట బొందయ్య, ఆగు అశోక్ యాదవ్, రుద్రవరం యాదయ్య, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి,



కున్నూరు శంకర్, రుద్రారపు కృష్ణయ్య, ఆవుల ఆనంద్, బులుగూరి సైదుల్, జిట్టా శేఖర్, చెరుకు బాలు, మేకల ఉమేష్, మద్ది మధు, సిలువేరు రిశ్వంత్, చింతపల్లి ప్రవీణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యుడిగా ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ కృష్ణ

- ఘనంగా డాక్టర్ కృష్ణ జన్మదిన వేడుకలు

దేవరకొండ, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) :

దేవరకొండ డివిజన్‌లో ప్రముఖ ఎంబీబీఎస్, ఎంఎస్ సర్జన్ డాక్టర్ కృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. డాక్టర్ కృష్ణ దేవరకొండ డివిజన్‌లో పేద, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ విశేష వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేదలకు అండగా నిలుస్తూ, మానవతా దృక్పథంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. తన వైద్య సేవలు, సేవాభావంతో ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ పేదల వైద్యుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని ప్రశంసించారు.వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా ప్రజలకు సేవ చేసే పవిత్రమైన బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ కృష్ణ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి మరెందరికో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర బిక్షపతి, అంకూరి రాజేష్, హన్మంత్, శ్రీను తదితరులు పాల్గొని డాక్టర్ కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





సర్దార్ పటేల్ ఆశయాలే జాతీయ ఐక్యతకు స్ఫూర్తి!

- హాలియా మున్సిపాలిటీలో ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్

హాలియా,అక్టోబర్31(ప్రజా జ్యోతి)

భారతదేశ ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని హాలియా పురపాలక సంఘ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జాతీయ ఐక్యత,సమగ్రత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో నడుస్తూ దేశ ఐక్యతను మరింత బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.దేశ సమగ్రత, ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని,ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,దేపావత్ ప్రసాద్ నాయక్,కౌన్సిలర్ల సలహాదారులు చిట్టిపోలు కరుణాసాగర్,ఎడవల్లి రంజిత్, కో-ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి,ఎండి రషీద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీర సాగుతో రూ.2.40 లక్షల నికర లాభం

- నీటి ఎద్దడిని అధిగమించి ఆదర్శంగా నిలుస్తున్న

రైతు గుగులోతు భాస్కర్ డ్రిప్,మల్చింగ్,ట్రెల్లిస్ విధానాలతో అధిక దిగుబడి

సొంత వాహనంలో మార్కెటింగ్





సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

నీటి కొరత,వాతావరణ మార్పులు,అనిశ్చిత వర్షాలను అధిగమిస్తూ ఆధునిక సాగు పద్ధతులతో బీర పంట సాగు చేసి రూ.2.40 లక్షల నికర లాభాన్ని ఆర్జిస్తూ ఓ రైతు ఆదర్శంగా నిలుస్తున్నాడు.సంప్రదాయ పంటలకు భిన్నంగా ఆలోచించి, తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించవచ్చని నిరూపిస్తున్నాడు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం రావులపల్లి ఎక్స్‌రోడ్డుకు చెందిన గుగులోత్ భాస్కర్ తనకున్న 1.50 ఎకరాల్లో బీర సాగు చేపట్టి సత్ఫలితాలు సాధిస్తున్నాడు.

ఆధునిక పద్ధతులతో 20 టన్నుల దిగుబడి

నీటి వృథాను అరికట్టేందుకు బిందు సేద్యం,నేలలో తేమను కాపాడేందుకు మల్చింగ్,తీగల పెరుగుదలకు ట్రెల్లిస్ విధానాన్ని అమలు చేస్తున్నాడు.ఈ ఆధునిక పద్ధతుల వల్ల తక్కువ నీటితోనే పంటను సమర్థవంతంగా సాగు చేస్తున్నాడు.కలుపు సమస్య తగ్గడంతో పాటు పంట నిర్వహణ,కాయల కోత సులభతరమయ్యాయి. ఇప్పటివరకు 20 టన్నుల బీర దిగుబడి సాధించినట్లు రైతు తెలిపాడు. పంట విక్రయాల ద్వారా రూ.4 లక్షల ఆదాయం రాగా, సాగు ఖర్చులు రూ.1.60 లక్షలు పోనూ రూ.2.40 లక్షల నికర లాభం పొందాడు.

సొంత వాహనంతో మార్కెటింగ్

పంట సాగుతో పాటు మార్కెటింగ్‌లోనూ భాస్కర్ ప్రత్యేకత చాటుతున్నాడు.బీర కాయలను తన సొంత వాహనంలో వరంగల్ మార్కెట్‌కు తరలించి విక్రయిస్తున్నాడు.దీంతో మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా మార్కెట్‌లో పంటను విక్రయిస్తూ మెరుగైన ధర పొందుతున్నాడు.రవాణా ఖర్చులను సైతం తగ్గించుకుంటున్నాడు. వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగు ద్వారా తరచూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని చెబుతున్నాడు.నీటి కొరత ఉన్న ప్రాంతాల్లోనూ డ్రిప్, మల్చింగ్, ట్రెల్లిస్ వంటి ఆధునిక పద్ధతులను పాటిస్తూ పంటల వైవిధ్యీకరణ చేపడితే మంచి లాభాలు సాధించవచ్చని తోటి రైతులకు సూచిస్తున్నాడు.నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. బిందు సేద్యం, మల్చింగ్ వంటి ఆధునిక పద్ధతులతో సాగు ఖర్చులు తగ్గించుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని పేర్కొంటున్నారు.

ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

నిడమనూరు, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):

సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు నిడమనూరు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా





నిడమనూరు ఎంపిడిఓ ఇమామ్ మాట్లాడుతూసర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. అధికారులు, సిబ్బంది అంతా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం గ్రామ సర్పంచ్ వెలుపూల రజిత శ్రీరాములు

ఆలేరు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాకంపల్లి గ్రామంలో తుమ్మల ప్రసూనారెడ్డి జ్ఞాపకార్థంగా సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను తుమ్మల కీర్తివర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెలుపూల రజిత శ్రీరాములు రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చేవూరి అంజిరెడ్డి, వాకిడి మల్లారెడ్డి, జల్తారు రాజు, బండ రజిత సతీష్, వేల్పుల నాగమణి, సప్పిడి నవ్య ఉపేందర్, మాటూరు సర్పంచ్ జన్నేసిద్ధులు, మరియు మాజీ సర్పంచ్ పోతిరెడ్డి స్వప్న స్వైలాబ్ రెడ్డి గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

వలిగొండ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి న్యూస్):

మండలకేంద్రంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు నిర్లక్ష్యం వీడి వేగంగా పూర్తి చేయాలని డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కవిడే సురేష్ అన్నారు. శనివారం ఆయన డి వై ఎఫ్ ఐ సభ్యులతో కలిసి కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం అయి సుమారు 4 సంవత్సరాలు గడుస్తున్న నేటికి పూర్తి కాకుండా అటు ప్రయాణికులు మరియు మండల ప్రజలు, చిన్న చిన్న వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, నిర్మాణ పనుల్లో భాగంగా షాప్ ల ముందు సైడ్ వాల్స్ డ్రైనేజీ నిర్మాణంచేయడం వలన ప్రజలు దుకాణదారులు దాటలేకపోతున్నారని అన్నారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని వెంటనే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరువ తీసుకొని తొందరగా పూర్తి చేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ నాయకులు ధ్యానబోయిన యాదగిరి, వడ్డేమాన్ మధు,గర్దాస్ మనోహర్, శ్రీరాములు, ఎద్దు శివ తదితరులు పాల్గొన్నారు.



బొప్పాయి సాగుతో రూ.2.10 లక్షల నికర లాభం

ఎల్నినో ప్రభావం..నీటి ఎద్దడిని అధిగమించి విజయవంతమైన సాగు

రెండెకరాల్లో 50 టన్నుల దిగుబడి..బిందు సేద్యంతో ఆదర్శంగా చింత్రియాల రైతు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

వాతావరణ మార్పులు,ఎండల తీవ్రత,సాగునీటి కొరత,వెరసి వ్యవసాయ రంగానికి సవాళ్లు ఎదురవుతున్నా ఓ రైతు ఆధునిక సాగు పద్ధతులతో వాటిని అధిగమించి మంచి లాభాలు సాధిస్తున్నాడు. సంప్రదాయ పంటలకు భిన్నంగా ఉద్యాన పంటల సాగును ఎంచుకొని,బిందు సేద్యం ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధిస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామానికి చెందిన షేక్ గాలే సాహెబ్ రెండెకరాల్లో బొప్పాయి సాగు చేసి రూ.2.10 లక్షల నికర లాభాన్ని ఆర్జించాడు.

రెండెకరాల్లో 50 టన్నుల దిగుబడి

గాలే సాహెబ్ తనకున్న రెండెకరాల భూమిలో బొప్పాయి సాగు చేపట్టాడు.ఎల్నినో ప్రభావం,వాతావరణ మార్పులు,నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని బిందు సేద్యం పద్ధతిని అనుసరించాడు.మొక్కల మొదళ్ల వద్దకే నేరుగా నీరు అందించేలా డ్రిప్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాడు.దీంతో నీటి వృథాను అరికడుతూ పంటకు అవసరమైన తేమను అందించగలిగాడు.సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ఎకరాకు 25 టన్నుల చొప్పున మొత్తం 50 టన్నుల దిగుబడిని సాధించాడు.



తక్కువ పెట్టుబడి..మెరుగైన ఆదాయం

రెండెకరాల బొప్పాయి సాగుకు రూ.90 వేల పెట్టుబడి పెట్టగా,పంట విక్రయాల ద్వారా రూ.3 లక్షల స్థూల ఆదాయం పొందాడు. పెట్టుబడి,ఇతర సాగు ఖర్చులు మినహాయించగా రూ.2.10 లక్షల నికర లాభం వచ్చినట్లు రైతు వెల్లడించాడు.నీటి కొరత సమయంలో బిందు సేద్యం ఎంతో ఉపయోగపడిందని,మొక్కల వేర్ల వద్దకే నీరు



చేరడంతో నీటి వినియోగం తగ్గిందని తెలిపాడు.ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించాడు.వాతావరణ పరిస్థితులు,నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు.బిందు,తుంపర సేద్య పద్ధతులను అవలంబిస్తూ పంటల వైవిధ్యీకరణ చేపడితే సాగు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని పేర్కొంటున్నారు.

మోడల్ స్కూల్ "ఉపాధ్యాయుల నిరసన"

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ భూదాన్ పోచంపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శనివారం భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దుల కింద వేతనాలు చెల్లించాలని, టీజీటీలకు నోషనల్ సర్వీస్ కల్పించాలని, అవుట్‌సోర్సింగ్, సావిత్రీ బేస్ ఉపాధ్యాయుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ఇక్రముల్లా, అధ్యాపకులు డా. పాండాల మహేశ్వర్, మధుప్రకాశ్, వెంకన్న, సృజన, హరీశ్, లిల్లీ, పూర్ణయ్య, జ్యోతి, సుజాత, సప్న, రామ్ కుమార్, కరుణాకర్, అన్వర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు..



ఘనంగా ఏఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవం

ఆలేరు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించగా పల్లె శ్రీనివాస్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసికి ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుటూరి శ్రీనివాస్, పల్లె వెంకటయ్య బీరయ్య కుమార్ ఉప్పలయ్య చంద్రయ్య జాంగిర్ వెంకటయ్య చంద్రయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



పౌర హక్కు చట్టంపై వెంగన్నగూడెంలో అవగాహనః తహశీల్దార్ జంగాల కృష్ణయ్య

నిడమనూరు,అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):

వెంగన్నగూడెం గ్రామంలో పౌర హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య మాట్లాడుతు గ్రామంలో కుల కులవక్షణ గురించి , బాల్య వివాహాల గురించి మతపరమైన వివాదాల పై గ్రామస్తులందరికీ వివరించడం జరిగింది. అదేవిధంగా కులమత బేధాలు ఏమైనా ఉన్నాయా, మతపరమైన గొడవలు ఏమైనా ఉన్నాయాఅని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలాది నాగమణి నాగరాజు , జూనియర్ అసిస్టెంట్ జనార్ధన్ , వార్డ్ నెంబర్లు ఆవుల చిన్న మంగమ్మ ,బూరుగు నరసింహ , మహిళా సంఘం వివో చిలుములవెంకటరమణ , ఆశ వర్కర్ పోలేపల్లి లింగమ్మ, గ్రామస్థులు, తదితరులు, పాల్గొన్నారు.



ఉక్కు మహిళ ఇందిరా గాంధీకి కాంగ్రెస్ నేతల ఘన నివాళి

మఠంపల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)



మఠంపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన విశేష కృషిని, దేశానికి అందించిన సేవలను నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ నవీన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆదూరి కిషోర్ రెడ్డి, చెన్నాయి పాలెం సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్, కాల్వపల్లి తండా సర్పంచ్ మాలోతు సక్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

వలిగొండ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి న్యూస్) :



మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శనివారం స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భముగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ దేశంలో పేద ప్రజలకు ఆమె ఎనలేని సేవ చేశారని ఆమె చేసిన సెవలను కొనియాడారు. ఇందిరా గాంధీ తొలి మహిళా ప్రధాని అని, ఉక్కు మహిళ అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్,పాశం సతిరెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్,పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకిరాములు,కుర్షిద్ , కాసుల వెంకన్న, ఎమ్మె లింగ స్వామీ,చిలుగురి సత్తి రెడ్డి,కొండూరు వెంకటేశం, మైసొల్ల ప్రవీణ్ , ఎమ్మె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ విధానంలో జనగణన -2027 పకడ్బందీ ఏర్పాట్లు

- జనాభా గణనలో ఏ ఒక్కరూ మినహాయింపు కాకూడదు

- తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

దేశ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలకు కీలకమైన జనగణన--2027ను అత్యంత ఖచ్చితత్వంతో,పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు.జనాభా గణనలో అర్హులైన ఏ ఒక్క వ్యక్తి వివరాలు కూడా మినహాయించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెండో విడత జనగణన--2027 శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

డిజిటల్ విధానంలో జనగణన

దేశంలో తొలిసారిగా జనగణన--2027ను డిజిటల్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఖచ్చితమైన జనాభా వివరాలు సేకరించడంపై శిక్షణలో ప్రత్యేక దృష్టి సారించారు. డిజిటల్ విధానంలో సమాచార నమోదు, ఎన్యూమరేషన్ బ్లాకుల ఏర్పాటు, సబ్ బ్లాకుల విభజన, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల నియామకం తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.జనాభా గణన విధానాలు,సాంకేతిక అంశాలు,సమాచార సేకరణపై జిల్లా జనగణన ఇన్‌చార్జి ఇస్లావత్ హోబలాల్,మాస్టర్ ట్రైనర్ వై.జంగయ్య శిక్షణ ఇచ్చారు.రెండో విడత జనాభా గణనలో ప్రతి వ్యక్తికి సంబంధించిన



వివరాలను 40 ప్రశ్నల ద్వారా సేకరించనున్నారు.సాధారణ గృహాలు,సంస్థాగత గృహాలు,నిరాశ్రయుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని శిక్షణలో వివరించారు.ముఖ్యంగా 2027 ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి నిరాశ్రయుల జనాభాను గుర్తించి గణనలో చేర్చేందుకు నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

స్వీయ గణనకు ప్రజల భాగస్వామ్యం

జనాభా గణనకు ముందు 15 రోజుల పాటు స్వీయ గణన ప్రక్రియ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ విధానంలో ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని,జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనాభా గణన ద్వారా సేకరించే ఖచ్చితమైన సమాచారం భవిష్యత్తులో



ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు,మౌలిక సదుపాయాల కల్పన,సంక్షేమ పథకాల రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.జనగణన ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం తప్పులు లేకుండా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణలో జిల్లా అదనపు జనగణన అధికారులు,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు,జిల్లా జనాభా గణన అధికారి ఎల్.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన అవసరం

వలిగొండ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి న్యూస్):

ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే చట్టాలు, బాలల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి సబితా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు 'సురక్ష బచ్‌పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బాలల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు, లక్ష్య సాధనకు ఉపయోగించుకోవాలని, అనవసర ఆకర్షణలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి మంచి పౌరులుగా ఎదిగి సమాజ, దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, అడ్వొకేట్ కొండూరు బాలరాజు, ప్రిన్సిపాల్ థామస్ అబ్రహం, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కునూరు శ్రీనివాస్, సోమ సతీష్ రెడ్డి, కనుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం

మఠంపల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)

మఠంపల్లి మండలంలోని పెదవీడు, రఘునాథపాలెం, మఠంపల్లి గ్రామాల్లో ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రాంతీయ ఉపాధ్యక్షుడు సయ్యద్ రన్మియా మాట్లాడుతూ 107 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. వాటిని రద్దు చేసే వరకు కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అమరవరపు పున్నయ్య, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి దేశబోయిన వీరయ్య, మండల నాయకులు శ్రీను, భగవాన్, ఇషాక్, సయ్యద్ మూసా, ఇబ్రహీం, సత్యనారాయణ, షేక్ రంజాన్, శాంతికుమారి, చింతల వీరస్వామి, పొందుగుల చాందు, తుపాకుల వీరయ్య, శనగళ్ల చిన్న జాను, షేక్ లాలాసాహెబ్, బి. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం

మఠంపల్లి, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)



నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు ఊరట లభిస్తోంది.ఇందులో భాగంగా మఠంపల్లి మండలం కొత్త దొనబండ తండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్యా చందా భర్త బాలు ఇందిరమ్మ ఇంటికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శనివారం సర్పంచ్ బానోతు అరుణా దేశ్ పాండు, హౌసింగ్ ఏఈ జగదీష్‌తో కలిసి ఇంటి నిర్మాణ పనులకు గ్రౌండింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతో భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.సొంతింటి నిర్మాణానికి తొలి అడుగు పడటంతో లబ్ధిదారుల కుటుంబంలో ఆనందం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఉమా, కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పీకా, వార్డు సభ్యులు నాగేశ్వరరావు, హాబీ, కృష్ణ, బాల, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత,సమగ్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు,త్యాగాలు చిరస్మరణీయం

జాతీయ ఐక్యత దినోత్సవంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

దేశ సమైక్యత,సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని,ఇందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.భారత ఉక్కుమనిషి,తొలి ఉప ప్రధానమంత్రి,తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ యువకుడిగా ఉన్నప్పటి నుంచే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని గుర్తుచేశారు.మహాత్మా గాంధీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమం,సహాయ నిరాకరణ ఉద్యమం,క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ,సుభాష్ చంద్రబోస్ తదితర నాయకులతో కలిసి స్వాతంత్ర్య సాధనకు కృషి చేశారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని,హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన చూపిన చొరవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.దేశ ఐక్యత,సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బందితో ఆయన జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్‌రాజ్,జెడ్పీ సీఈవో శిరీష,డీఎస్‌వో మోహన్‌బాబు,ఆర్డీవోలు శ్రీనివాసులు,సూర్యనారాయణ,వివిధ శాఖల అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఎస్సీ, బి సి యువకులపై అక్రమ కేసులు చేస్తున్నారని

ఎస్సై పై ఆరోపణలు

- మానవ హక్కుల కమీషన్ కి ఫిర్యాదు చేయటమే నేరమా?

సబ్బండ వర్గాల మెప్పుకోసం బలహీనుల పై అక్రమ కేసులా?

పాలకవీడు, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):

ఎస్సీ, బీసీ యువకులపై కక్షసాధింపుగా పాలకీడు ఎస్సై అక్రమ కేసులను పెట్టడాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. శనివారం రోజు పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కక్షపూరితంగా, న్యాయం కోసం పోరాడుతున్న 10 మంది బీసీ, ఎస్సీ ల యువకుల మీద అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. బాధితుడుకి జరిగిన అన్యాయాన్ని మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసి నందుకు కక్ష సాధింపు చర్యగా పోలీసులు వాళ్ళ చేతుల్లో ఉన్న చట్టాలను కుట్ర బుద్ధితో వాడుకుంటూ న్యాయం కోసం పోరాడుతున్న యువకుల మీద అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమని,సబ్బండ వర్గాల మెప్పు కోసమే బలహీనుల పై అక్రమ కేసులు పెట్టటం మానాలని, జిల్లా ఎస్పీ ఈ అక్రమ కేసులపై విచారణ జరిపి పాలకీడు ఎస్సై కోటేశ్ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయండి అని సామాన్యులు పోలీస్ స్టేషన్లకు పోతే న్యాయం చేయకపోగా న్యాయం కోసం పోరాడే వ్యక్తుల మీదనే కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని వెంటనే పాలకీడు ఎస్సై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే విత్ డ్రా చేసుకునేలా ఉండాలని అన్నారు. లేని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జాతీయ నాయకులతోటి ఈ పాలకీడు మండల కేంద్రంలో వివిధ కార్యచరణలను శ్రీకారం చుట్టబోతున్నారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ సూర్యాపేట జిల్లా కన్వీనర్వి జయరామరాజుజేఏసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు కె.శ్రీనివాస్, జేఏసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు నాగేంద్రబాబు, రావోలు నవీన్ కుమార్, పెరుమల్ల సతీష్ ,పల్లెపంగు నాగరాజు. నరి నాయక్



ఎం ఆర్ పి ఎస్ నాయకులు శ్రీను.వరుణ్. మధు . చిలుక రాజ్ శ్రీను .సిద్దు.రవినాయక్ .శేఖర్ . మధు.వినయ్. సిద్దు.నరేందర్. తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన

గరిడేపల్లి,అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):

తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు గత 13 ఏళ్లుగా ఎ దుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించా లని మోడల్ స్కూల్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (ఎం ఎస్-జాక్)స్టీరింగ్ కమిటీ పిలు పునిచ్చింది.ఈ మేరకు శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మం డలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీ లు ధరించి,మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డుల తో నిరసన తెలిపారు.మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖ లో విలీనం చేసి 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లిం చాలని,అర్హులైన టీజీటీలకు నోషనల్ సర్వీస్ వర్తింపజేసి పదో న్నతులు కల్పించాలని కోరారు. పెండింగ్లో ఉన్న డీఏ బకాయిల ను చెల్లించడంతో పాటు సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్ను విడుదల చేయాలని,ఉద్యోగులందరికీ ఈ హెచ్ఎస్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారు ణ్య నియామకాలు,ఇతర ప్రయో జనాలు మంజూరు చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం తో పాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్య లను పరిష్కరించాలని కోరారు.హెచ్ బీటీ ఉపాధ్యాయులకు నెలకు కనీసం రూ.35 వేల వేతనం చెల్లించాలని,ఎఫ్ఏసీ ప్రిన్సిపాల కు అలవెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.13 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలపై ప్రభుత్వం స్పందించి, ఉపాధ్యా యులు,ఉద్యోగులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ నిరసన కార్యక్రమం లో ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరా జు.శైలజ,డాక్టర్ కందుల శివకృష్ణ డాక్టర్ శ్రవణ్ కుమార్,దామ్లా, శాంతిప్రియ,చినబాలయ్య,మల్లి కార్జున్రెడ్డి,అక్బర్,అనిల్,నవా బ్,భూలక్ష్మి తదితర ఉపాధ్యా యులు,సిబ్బంది పాల్గొన్నారు.





ఇందిరాగాంధీ ఆశయాల సాధనే లక్ష్యం

చిట్యాల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు సుర్గి లింగస్వామి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆమె చూపిన ఆశయాల సాధన దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాల వర్షం తో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి...!

- రైతు సంఘం మండల అధ్యక్షుడు వినోద్



దామరచర్ల, అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):

దామరచర్ల మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పలు గ్రామాలలో పంటలన్నీ నేలకొరిగి పూర్తిగా పంట నష్టం జరిగిందని ప్రభుత్వం రైతులకు పంట నష్టం చెల్లించాలని దామచర్ల మండల రైతు సంఘం అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ మొన్నటి వరకు ఎల్ నీనో ప్రభావంతో రైతులు వేసిన పంటలకు సాగు నీటి కొరకు ఇబ్బందులు పడ్డారని, అనేక ప్రయాసలకోర్చి పంటలు దక్కించుకోవడం కోసం అనేక ప్రయత్నాలు చేసి ప్రైవేటు వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకి అప్పులు చేసి పంటలను దక్కించుకుంటూ వస్తున్నారన్నారు.ఆరు గాలం కష్టపడిన పంటకు రాత్రి కురిసిన అకాల వర్షం రైతుల పాలిట శత్రువుగా తయారై పంట మొత్తం కూడా నేలపాలు అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేలవాలిన పంటను చూసి రైతు గుండె తరుక్కుపోయి రైతు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని, రైతులు అప్పులు బారిన పడడం జరిగిందని కాబట్టి ప్రభుత్వం యంత్రాంగ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన



చేసి నష్టపోయిన పంటలను అంచనా వేసి ప్రభుత్వానికి వెంటనే నివేదిక సమర్పించాలన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చిన్న, సన్న కారు,మధ్యతరగతి రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు నాంది పలుకుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు పాపా నాయక్,సిఐటియు నాయకులు దయానంద్, రైతులు జాను, శ్రీరాములు, సోమ్లా, నాయక్ రవి, రాంబాబు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బాసరలో భక్తి పారవశ్యం.. కీతవారిగూడెం భజన బృందాల ఆధ్యాత్మిక సేవ

గరిడేపల్లి,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారి సన్నిధిలో కీతవారిగూడెం గ్రామానికి చెందిన భజన బృందాలు భక్తి కార్యక్ర మాన్ని నిర్వహించాయి.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారి గూడెంలోని శ్రీ సీతారామాంజనేయ భజన బృందం,శ్రీ వెంకటేశ్వర భజన బృందం,శ్రీరామ భజన బృందాల సభ్యు లు రెండు తెలుగు రాష్ట్రాల భక్త రామదా సు భజన మండలి సొసైటీ అధ్యక్షుడు మన్యసి సిద్ధేశ్వర స్వామి వారి ఆదేశాల మేరకు బాసర క్షేత్రంలో అమ్మవారి పాద చందన భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల తో నిర్వహించారు.ఈ సందర్భంగా భజ న బృందాల సభ్యులు భక్తి గీతాలు ఆల పిస్తూ అమ్మవారిని కీర్తించారు.భజన లతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మారోగింది.భక్తి,ఆధ్యా త్మిక భావాలను పెంపొందించడంతో పాటు సంప్రదాయ భజన కార్యక్రమాల పరిరక్షణకు ఇటు వంటి కార్యక్ర మాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భజన బృందాల అధ్యక్షులు గూడూరి తిరుపత య్య,ముత్తినేని రామయ్య,జుట్టుకొండ నరసింహారావుతో పాటు మూడు భజన బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం

- పట్టభద్రుల నుంచి విశేష స్పందన

-మాజీ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు

గరిడేపల్లి,అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం ఖాయమని ఆ పార్టీ మాజీ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు ధీమా వ్యక్తం చేశారు.పొనుగోడు గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి దరఖాస్తులు అందజేశారని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించి గెజిటెడ్ అధికారి సంతకాలతో ఎంఆర్ఓ కార్యాల యంలో సంబంధిత అధికారుల కు అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బిల్లా వెంకటేశ్వర్లు, అనంతు కరుణాకర్ గౌడ్,రామ్ మధు,నందిపాటి నరహరి,రామ్ సతీష్,పొలంపల్లి మహా ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

వెంకట్రామాపురంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

సమానత్వం, సామాజిక న్యాయం పాటించాలని అధికారుల సూచన..

అనంతగిరి, అక్టోబర్ 31

(ప్రజాజ్యోతి):



రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, కుల, మత, వర్గ వివక్షకు తావులేకుండా సమానత్వం, సామాజిక న్యాయం పాటించాలని అధికారులు సూచించారు. అనంత గిరి మండలంలోని వెంకట్రామా పురం గ్రామ నాలుగో వార్డులో శనివారం సివిల్ రైట్స్ యాక్ట్ సందర్భంగా పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లి కొండ జయరాజు, డిప్యూటీ తహశీల్దార్, అనంతగిరి ఏఎస్ఐ జానీ పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమ్యూనిటీ భవననికి భూమి పూజ







ఆలేరు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమ్యూనిటీ భవనానికి మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి భాస్కర్ శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కథ ఎలక్షన్ సమయంలో ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారికి ఇచ్చిన మాట ప్రకారం నూతన కమ్యూనిటీ భవనం నిర్మాణానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్ జూ కంటి సంపత్, యాట శివ, పాసికంటి సంపత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎజాస్, పార్టీ సీనియర్ నాయకులు మల్లెల శ్రీకాంత్, వానరాశి మార్కు చింత కింది మురళి, రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ , పాకాల హరీష్, మురిగాడి వెంకటేష్,నాయకులు మధు నాయి బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సేవలు, త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయం

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా

ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు







మిర్యాలగూడ, అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరు గాంచిన ఇందిరా గాంధీ సేవలు త్యాగాలు చరిత్రలో స్ఫూర్తినిస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. శనివారం ఇందిరాగాంధీ 42వ, వర్ధంతి వేడుకలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్)లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆపై ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళాప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు, చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతా యన్నారు.దేశ సమగ్రత,సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు దేశ ప్రజలకు ఎప్పటికీస్ఫూర్తిదాయకమన్నారు.పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి, సామాజిక న్యాయం కోసం అనుసరించిన విధానాలు భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయన్నారు.ముఖ్యంగా మహిళలు రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఇందిరా గాంధీ నాయకత్వంలో చేసిన గొప్ప సంస్కరణలు స్ఫూర్తి దాయకమన్నారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తీరావత్ స్లైలాబ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్రకుమార్, ఎండి మోయిజ్, మండల పార్టీ అధ్యక్షుడు గుండు నరేందర్ గౌడ్,, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, దేశిడి శేఖర్ రెడ్డి, గుడిపాటి నవీన్, నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం.. కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

అనంతగిరిలో ఘనంగా

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

కొండపల్లి వాసు నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి

నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

అనంతగిరి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అనంతగిరిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం మండలంలోని కొండపల్లి వాసు నివాసం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు.





కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటాలు ఉధృతం చేయాలి

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం:

మేకల శ్రీనివాసరావు

అనంతగిరిలో ఘనంగా ఏఐటీయూసీ

107వ ఆవిర్భావ దినోత్సవం.. జెండా ఆవిష్కరణ

అనంతగిరి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు విమర్శించారు. కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికులంతా ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.



పెన్ పహాడ్ కి మహర్దశ.. త్వరలోనే మినీ మార్కెట్ ప్రారంభం

పెన్ పహాడ్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

పెన్ పహాడ్ మండల కేంద్రాన్ని ఒక అద్భుతమైన వాణిజ్య హబ్‌గా మార్చేందుకు ముందడుగు పడింది. స్థానిక ప్రజల నిత్యావసరాలు, వ్యాపార అవసరాలను తీరుస్తూ మండల కేంద్రంలో త్వరలోనే ఒక భారీ 'మినీ మార్కెట్ అంగడి'ని ప్రారంభించబోతున్నట్లు సర్పంచ్ ఒగ్గు రవి శనివారం ఒక అధికారిక ప్రకటనలో వెల్లడించారు. గ్రామాన్ని వ్యాపారపరంగా నెంబర్ వన్‌గా నిలబెట్టడమే లక్ష్యంగా వారంలో ఒకరోజు ఈ ప్రత్యేక అంగడి (సంత)ని నిర్వహించనున్నారు. దీనివల్ల వివిధ గ్రామాల నుంచి వచ్చే చిన్న, పెద్ద వ్యాపారస్థులు ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాపారం చేసుకునే సువర్ణ అవకాశం లభిస్తుంది. ప్రజలు తమకు కావలసిన ప్రతి వస్తువును ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా, స్థానికంగానే పొందేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు రవి మాట్లాడుతూ.. "పెన్ పహాడ్ మండల కేంద్రాన్ని ఆర్థికంగా, వాణిజ్యపరంగా బలోపేతం చేయడమే మా ప్రధాన ధ్యేయం. నా ఐదేళ్ల పదవీ కాలంలో పాలకమండలి తోడ్పాటుతో నిరంతరం శ్రమిస్తూ, పెన్ పహాడ్ రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ విప్లవాత్మక నిర్ణయంపై స్థానిక ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల వ్యాపారస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కేసుల కన్విక్షన్ శాతం పెంచేలా సమర్థవంతంగా పనిచేయాలి..

కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశం..

- కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి..

- సాక్ష్యాధారాల సమర్పణలో నిర్లక్ష్యం వద్దు..- నేర నిరూపణే లక్ష్యంగా పనిచేయాలి..

- బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలి..

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





నల్లగొండ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

కోర్టుల్లో కేసుల విచారణలో నిందితులకు శిక్షలు పడే కన్విక్షన్ శాతాన్ని మరింత పెంచేలా కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో, సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి కేసులో నేర నిరూపణ జరిగేలా దర్యాప్తు అధికారులు, కోర్టు సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల మధ్య నిరంతర సమన్వయం అవసరమన్నారు.దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు, కీలక పత్రాలను సకాలంలో కోర్టుకు సమర్పించాలని సూచించారు. సమన్లు, వారెంట్ల అమలులో జాప్యం లేకుండా చూడాలని, సాక్షులు విచారణ సమయానికి కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల పురోగతి, తదుపరి విచారణ తేదీలు, కోర్టు ఆదేశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కేసుల విచారణలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. కన్విక్షన్ శాతం పెంపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను ఎస్పీ అభినందించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, సీఐలు శ్రీనునాయక్, బీషన్న, సంబంధిత పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ కమర్షియల్ స్థలం లీజుకు ప్రతిపాదనల ఆహ్వానం..

- ఆసక్తి గల వారు సంప్రదించాలి..

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి):

నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్డులో ఇషా గ్రాండ్ ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఆవరణలోని కమర్షియల్ అవసరాలకు అనువైన ఖాళీ స్థలాన్ని అభివృద్ధి చేసి లీజుకు తీసుకునేందుకు ఆసక్తి గల వారి నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. వాణిజ్యపరంగా స్థలాన్ని అభివృద్ధి చేసి వినియోగించు కునేందుకు ఆసక్తి ఉన్నవారు తమ ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్‌ను 8712670169 నంబర్‌లో సంప్రదించాలని ఎస్పీ కోరారు.



పిడుగుపడి గొర్రెల కాపరి మృతి



పెన్ పహాడ్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని మాచారం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఉరుములు, మెరుపుల రూపంలో వచ్చిన ప్రకృతి వైపరీత్యం ఒక నిరుపేద గొర్రెల కాపరి ప్రాణాలను బలితీసుకుంది. పిడుగుపాటుకు గురై దుబాని నాగరాజు (32) అనే యువకుడు అక్కడికక్కడే మరణించాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాచారం గ్రామానికి చెందిన దుబాని నాగరాజు గొర్రెలను కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే శుక్రవారం (తేది 30.10.2026) సాయంత్రం గ్రామ శివారులోని రాయి చెరువు వద్దకు గొర్రెలను పడుకోబెట్టడానికి (మంద వేయడానికి) వెళ్లాడు. అయితే రాత్రి సుమారు 09.00 గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. మెరుపుల ధాటికి భయపడిన గొర్రెలన్నీ ఒక్కసారిగా అడవి వైపు చెల్లాచెదురయ్యాయి. జీవనోపాధి అయిన గొర్రెలను కాపాడుకోవాలనే ఆరాటంతో నాగరాజు ఆ చీకట్లో, వర్షంలో వాటిని వెతకడం ప్రారంభించాడు. అదే సమయంలో అక్కడే తమ గొర్రెలను వెతుకుతున్న తోటి కాపరులు బోలక వెంకన్న, దుబాని సైదులు చూస్తుండగానే.. ఒక్కసారిగా నాగరాజుపై భారీ పిడుగు పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగరాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తోటి కాపరులు వెంటనే గ్రామానికి చేరుకుని నాగరాజు భార్య దుబాని సంధ్యకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని నాగరాజు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి భార్య సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కె. సుధాకర్ కేసు నమోదు చేశారు. ఎస్ఐ సూచనల మేరకు పోలీసులు ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు. కష్టపడి పనిచేసే కుటుంబ యజమానిని కోల్పోవడంతో మాచారం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మృతుడి భార్య, బంధువులు కోరుతున్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయాలి

- తండాలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధిచేయాలి
- గోర్‌బోలి బాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలి
- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ కొత్తపేటతండాలో పాదయాత్ర



దామరచర్ల, అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):

తండా లను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధి చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ డిమాండ్ చేశారు. దామరచర్ల మండలం కొత్తపేట తండ గ్రామ పంచాయతీలో శనివారం గిరిజన గళం,తండాలో నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని, బంజారా లకు మంత్రి పదవులు ఇవ్వడంతోపాటు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంత గిరిజనులకు ఐటీడీఏలు ఏర్పాటు చేసి అభివృద్ధి పరచాలని కోరారు. ఈ మేరకు పలు డిమాండ్ల సాధనకై సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, నాగర్‌కర్నూల్, మహమూబ్‌నగర్, నారాయణపేట్,వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, జనగామ, భువనగిరి మీదుగా రంగారెడ్డికి చేరుకోనుందన్నారు . కొత్తపేటతండాలో మొత్తం సర్వే నిర్వహించి, సభ ఏర్పాటు చేశారు. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ అనేక పోరాటాలు, తెలంగాణ ఉద్యమం, సామాజిక చైతన్యం చేసి విజయం సాధించినట్లు చెప్పారు. 500 జనాభాగల తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా సాధించుకోవడం జరిగిందన్నారు. జనాభా దామషా ప్రకారం 10 శాతం రిజర్వేషన్‌ను సాధించామన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడంతోపాటు రాష్ట్ర విభజనలో విలీన మండలాల ఉద్యోగులను తిరిగి తెలంగాణలో రావడానికి కృషి చేసినట్లు వివరించారు. ఈ స్ఫూర్తితో డీమ్డ్ ప్రైవేట్ యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి, ఏజెన్సీలో జీఓ నెం. 3 తరహా మరో జీఓను చట్టబద్ధత కల్పించాలని, గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. గిరిజన పూజారులకు ధూప, దీప, నైవేద్యంతోపాటు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు.తండా అభివృద్ధికి బోర్డు ఏర్పాటుకు చేసే పోరాటంలో కలిసిరావాలని పిలుపునిచ్చారు. డిమాండ్ల సాధన కోసం నిర్వహించే గిరిజన గళం -- తండాలో నిద్ర పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఉపాధ్యక్షుడు లకావత్ భాస్కర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి లాలుప్రసాద్, గిరిజన కళాకారుడు ఎస్ పి నాయక్, నియోజక వర్గ అధ్యక్షుడు ధనవత్ దత్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు వంకుడోత్ అఖిల్ నాయక్,దారావత్ రాందాస్ నాయక్, నాగార్జున నాయక్, మోహన్,వెంకటేష్,దినేష్, రాజేందర్, నరేష్, మహేష్, బాలు, శంకర్ , గణేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్నాబ్ దెబ్బ కు 5,980ఎకరాల్లో పంట నష్టం

- ఏవో మేకల రుషేంద్ర మణి

మిర్యాలగూడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):

ఆర్నబ్ తుఫాన్, అకాల భారీ వర్షాలకు మిర్యాలగూడ మండలంలో సుమారు 5,980ఎకరాలలో వరి పంట పాక్షికంగా, కొన్ని చోట్ల నేలకొరిగినట్టు మండల వ్యవసాయాధికారి మేకల ఋషేంద్రమణి తెలిపారు.శనివారం మండలంలోని శ్రీనివాస్ నగర్, నందిపాడు, ఉట్లపల్లి, గూడూరు, ఆలగడప తదితర గ్రామాల్లో తుఫాన్, భారీ వర్షాలకు దెబ్బ తిన్న వరి, ఆరుతడి పంటలను ఆమె పరిశీలించారు. ప్రాథమికంగా 5,980 ఎకరాలుగా అంచనా వేశామని పూర్తి స్థాయిలో పొలాలను సందర్శించి నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు.







పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలి

-- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క బిక్షపతి

నడిగూడెం, అక్టోబర్ 31,ప్రజాజ్యోతి:

2023 సంవత్సరంలోపు డిగ్రీ పూర్తి చేసుకున్న పట్టభద్రులందరూ రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీలోపు అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 70 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిందని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రానున్న నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డికి పట్టభద్రులు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో తన బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు దున్నా శ్రీనివాస్, భూత్కూరి వెంకటరెడ్డి, వేల్పుల సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, పల్లపు శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్, గుండు విజయ రామారావు, కత్తి విజయ్, బీరవల్లి తరుణ్ రెడ్డి, శ్రీరాముల ఈశ్వర్, మాతంగి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించాలి...! బీసీ బిడ్డను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న







మిర్యాలగూడ, అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి):

తెలంగాణ కు బీసీ బిడ్డను ముఖ్యమంత్రి గా చేయడమే లక్ష్యంగా 'బీసీ రాజ్యాధికార యాత్ర 'చేపట్టినట్లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆయన చేపట్టిన 'బీసీ రాజ్యాధికార యాత్ర' 1,000 కిలోమీటర్లు పూర్తి చేసుకుని 38వ, రోజు శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చేరుకుంది. సెప్టెంబర్ 17న, గోల్కొండ ఖిల్లా నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర మిర్యాలగూడకు చేరుకుంది.పట్టణంలోని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద బీసీ సంఘాలు,స్థానిక ప్రజలు ఆయన కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్‌లో తీన్మార్ మల్లన్న మాట్లాడారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో 2 లక్షలకు పైగా బీసీ ఓట్లు ఉన్నాయని, బీసీలంతా ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు.రెడ్డి, వెలమ ల పార్టీల నుంచి బీసీ నాయకులు బయటకు వచ్చి తెలంగాణ రాజ్యాధికార పార్టీ తో కలిసి రావాలని కోరారు.2028లో బీసీ బిడ్డను సీఎం చేయడమే తన లక్ష్యమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా దొరల చేతుల్లో ఉన్న భూములను తిరిగి స్వాధీనం చేసుకుని, బీసీ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి 2 ఎకరాల భూమి ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు.బీసీ రిజర్వేషన్లు, ఈ డబ్ల్యూ ఎస్ అమలు, జీవో 65 మరియు బీసీ బడ్జెట్ నిధుల మళ్లింపుపై కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. స్థానిక ఎమ్మెల్యే బీసీలను, బీసీ ఉద్యోగులను వేధిస్తే ఊరుకోమని, వచ్చే ఎన్నికల్లో మిర్యాలగూడ పై బీసీ జెండానే ఎగురవేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో

ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు..

- దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

- భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలం..

- అంతర్గత భద్రత ప్రతి పౌరుడి బాధ్యత..- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి):

ఉక్కు మనిషి, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను ఏకం చేసి సమైక్య భారత నిర్మాణానికి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలుగుతూ దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పోలీస్ సిబ్బంది ప్రజల భద్రతతో పాటు దేశ అంతర్గత భద్రత విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏవో శివప్రసాద్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు, ఆర్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





ఉమ్మడి నల్గొండ కాంగ్రెస్‌లో సమాచార లోపంపై అసంతృప్తి!

వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతున్న పార్టీ శ్రేణుల ఆవేదన సందేశం

దేవరకొండ,అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) :

ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ముందస్తు సమాచార లోపం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమిస్తున్న నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ రూపొందించిన ఓ సందేశం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతున్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న కీలక కార్యక్రమానికి సంబంధించి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నియోజకవర్గాలు, మండలాల స్థాయిలో ముందస్తు సమాచారం అందించకపోవడంపై పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నాయి. కనీసం సన్నాహక సమావేశాలు కూడా నిర్వహించకపోవడంతో పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తల్లో అయోమయం నెలకొందని ఆ సందేశంలో పేర్కొన్నారు.పార్టీని నమ్ముకొని జెండా మోస్తున్న నాయకులు, కార్యకర్తలను సంప్రదించకుండా కీలక నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. నాయకత్వం నుంచి సరైన సమాచారం అందకపోయినా రాహుల్ గాంధీపై ఉన్న అభిమానంతో పార్టీ కార్యక్రమాలకు మద్దతుగా నిలుస్తున్నామని సందేశంలో



పేర్కొన్నట్లు సమాచారం.భవిష్యత్తులో పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి ముందుగానే నియోజకవర్గ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి నాయకులు, కార్యకర్తలను భాగస్వాములను చేయాలని వారు కోరుతున్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా నాయకత్వం, పార్టీ అధిష్టానం వెంటనే స్పందించి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ సభకు ఢిల్లీ బయలుదేరిన చిట్యాల నేతలు

చిట్యాల అక్టోబర్ 31 ప్రజా జ్యోతి

చిట్యాల: ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభకు చిట్యాల నాయకులు బయలుదేరారు. రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపు మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ మంత్రి పిలుపును అందుకుని పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో ఢిల్లీ వెళ్తున్నామని, సభను విజయవంతం చేస్తామని అన్నారు.వారివెంట ఆరెగూడెం గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్, కందిమల్ల శశి పాల్ రెడ్డి, జిట్ట చంద్రకాంత్, గంట శ్రీనివాస్ రెడ్డి, జగిని భిక్షం రెడ్డి తదితరులు ఉన్నారు.



ఉత్తమ్ దంపతుల సహకారంతో నడిగూడెం గ్రంథాలయ అభివృద్ధికి కృషి

మౌలిక వసతులు, ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటా

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు

నడిగూడెం, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి:

రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతుల సహకారంతో నడిగూడెం శాఖా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, రికార్డులు, రిజిస్టర్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, ప్రహరీ గోడ నిర్మాణం వంటి సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సర్పంచ్ దున్నా శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధికి వచ్చిన చైర్మన్ వంగవీటి రామారావును సర్పంచ్, స్థానిక నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రంథాలయంలో బాలికలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సర్పంచ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, సర్పంచుల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల



సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, పల్లపు శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, చిల్లంచర్ల సత్యనారాయణ, బాణాల నాగరాజు, గుండు విజయ రామారావు, దున్నా లింగయ్య, కత్తి విజయ్, కాసాని గోపీనాథ్, శ్రీరాముల శ్రీనివాస్, బీరవల్లి తరుణ్ రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, శ్రీరాముల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.